12-08-2024 ప్రాత:మురళి ఓంశాంతి ''బాప్ దాదా'' మధువనం

"మధురమైన పిల్లలూ - ఇప్పుడు తిరిగి ఇంటికి వెళ్ళాలి, అందుకే తండ్రిని స్మృతి చేసే మరియు మీ చరిత్రను సరిదిద్దుకునే శ్రమ చేయండి"

ప్రశ్న:- అజ్ఞాన నిద్రలో నిదురింపజేసే విషయం ఏమిటి? దానివలన కలిగిన నష్టం ఏమిటి?

జవాబు:- కల్పం ఆయువును లక్షల సంవత్సరాలు అని అనడము, ఇదే అజ్ఞాన నిద్రలో నిదురింపజేసిన విషయము. దీని వలన జ్ఞాన నేత్రహీనులుగా అయిపోయారు. ఇంటిని చాలా దూరంగా భావిస్తారు. ఇప్పుడైతే లక్షల సంవత్సరాలు ఇక్కడే సుఖ-దుఃఖాల పాత్రను అభినయించాలి అని బుద్ధిలో ఉంది, అందుకే పావనంగా అయ్యే శ్రమ చేయరు. ఇప్పుడు ఇల్లు చాలా సమీపముగా ఉందని పిల్లలైన మీకు తెలుసు. ఇప్పుడు మనం శ్రమించి కర్మాతీతులుగా అవ్వాలి.

ఓం శాంతి. మధురాతి-మధురమైన పిల్లలకు ఇప్పుడు తండ్రి ఇంటిని గుర్తు చేయించారు. భక్తి మార్గంలో కూడా ఇంటిని గుర్తు చేసుకుంటారు కానీ అక్కడకు ఎప్పుడు వెళ్ళాలి, ఎలా వెళ్ళాలి, అదేమీ తెలియదు. కల్పం ఆయువును లక్షల సంవత్సరాలు అని అన్న కారణంగా ఇంటిని కూడా మర్చిపోయారు. లక్షల సంవత్సరాలు ఇక్కడే పాత్రను అభినయిస్తాము అని భావిస్తారు, అందుకే ఇంటిని మర్చిపోతారు. ఇప్పుడు తండ్రి స్మృతినిప్పిస్తున్నారు - పిల్లలూ, ఇల్లు అయితే చాలా సమీపంగా ఉంది, ఇప్పుడు మీ ఇంటికి వెళ్తారా! నేనైతే పిల్లలైన మీరు పిలిచినందుకు వచ్చాను. వెళ్తారా? ఇది ఎంత సహజమైన విషయము. భక్తి మార్గంలోనైతే ముక్తిధామంలోకి ఎప్పుడు వెళ్తాము అన్నది తెలియను కూడా తెలియదు. ముక్తినే ఇల్లు అని అంటారు. లక్షల సంవత్సరాలు అని అన్న కారణంగా అంతా మర్చిపోతారు. తండ్రిని కూడా మర్చిపోతారు, అలాగే ఇంటిని కూడా మర్చిపోతారు. లక్షల సంవత్సరాలు అని అనడంతో ఎంతో వ్యత్యాసం ఏర్పడుతుంది. అజ్ఞాన నిద్రలో నిదురిస్తున్నట్లుగా ఉంటారు. ఎవరికీ అర్థం కాదు. భక్తి మార్గంలో ఇంటిని ఎంతో దూరం ఉన్నట్లుగా చెప్తారు. తండ్రి అంటారు, వాహ్, ముక్తిధామంలోకైతే ఇప్పుడు వెళ్ళాలి. మీరు ఇలా లక్షల సంవత్సరాలు ఏమైనా భక్తి చేస్తూ ఉంటారా. భక్తి ఎప్పుడు ప్రారంభమయ్యింది అన్నది మీకు తెలియను కూడా తెలియదు. లక్షల సంవత్సరాల లెక్కనైతే వేసే అవసరమే లేదు. తండ్రిని మరియు ఇంటిని మర్చిపోతారు. ఇది కూడా డ్రామాలో రచించబడి ఉంది, కానీ అనవసరంగా ఇంటిని ఇంత దూరం చేసేస్తారు. ఇప్పుడు తండ్రి అంటారు - పిల్లలూ, ఇల్లు అయితే చాలా సమీపంగా ఉంది, ఇప్పుడు నేను మిమ్మల్ని తీసుకువెళ్ళేందుకు వచ్చాను. ఇంటికి వెళ్ళాలి కానీ పవిత్రంగా అయితే తప్పకుండా అవ్వాలి. గంగా స్నానాలు మొదలైనవాటినైతే మీరు చేస్తూ వచ్చారు, కానీ పవిత్రంగా అవ్వలేదు. ఒకవేళ పవిత్రంగా అయినట్లయితే ఇంటికి వెళ్ళిపోతారు, కానీ ఇంటి గురించి కూడా తెలియదు, పవిత్రత గురించి కూడా తెలియదు. అర్ధకల్పం నుండి భక్తి చేసారు కావున భక్తిని వదలనే వదలరు. ఇప్పుడు తండ్రి అంటారు, భక్తి పూర్తవుతుంది. భక్తిలోనైతే అపారమైన దుఃఖం ఉంటుంది. పిల్లలైన మీరు లక్షల సంవత్సరాల దుఃఖాన్ని చూసారని కాదు, లక్షల సంవత్సరాల విషయమే లేదు. సత్యాతి-సత్యమైన దుఃఖాన్ని అయితే మీరు కలియుగంలోనే ఎప్పుడైతే చాలా వికారాలలో అశుద్ధంగా అయ్యారో అప్పుడే అనుభవించారు. మొదట ఎప్పుడైతే రజోలో ఉండేవారో అప్పుడు కొంత వివేకం ఉండేది, ఇప్పుడైతే పూర్తిగా వివేకహీనులుగా అయిపోయారు. సుఖధామానికి వెళ్ళాలి అంటే పావనంగా అవ్వండి అని ఇప్పుడు పిల్లలకు చెప్తారు. జన్మ-జన్మాంతరాల పాపాలేవైతే శిరస్సుపై ఉన్నాయో, వాటిని స్మృతి ద్వారా తొలగించండి. స్మృతితో ఎంతో సంతోషం ఉంటుంది. ఏ తండ్రి అయితే మిమ్మల్ని అర్ధకల్పం సుఖధామంలోకి తీసుకువెళ్తారో, వారిని స్మృతి చేయాలి. తండ్రి అంటారు, మీరు ఈ విధంగా(లక్ష్మీ-నారాయణుల వలె) అవ్వాలి అంటే ఒకటేమో, పవిత్రంగా అవ్వండి మరియు చరిత్రను సరిదిద్దుకోండి. వికారాలను భూతాలు అని అంటారు, లోభమనే భూతం కూడా తక్కువ కాదు. ఈ భూతం చాలా అశుద్ధమైనది. మనుష్యులను పూర్తిగా అశుద్ధముగా చేసేస్తుంది. లోభం కూడా ఎంతో పాపం చేయిస్తుంది. 5 వికారాలు చాలా కఠినమైన భూతాలు. వీటన్నింటినీ విడిచిపెట్టాలి. లోభాన్ని విడిచిపెట్టడం కూడా కామాన్ని వదలడమంత కష్టమే. మోహాన్ని వదలడం కూడా కామాన్ని వదలడమంత కష్టమైపోతుంది. దానిని వదలనే వదలరు. ఆయువు మొత్తం తండ్రి అర్థం చేయిస్తూ వచ్చారు, అయినా కూడా మోహమనే బంధనం జోడించబడి ఉంటుంది. క్రోధం కూడా అతి కష్టం మీద వదులుతుంది. పిల్లలపై క్రోధం వస్తుంది అని అంటారు. క్రోధము పేరునే తీసుకుంటారు కదా. ఏ భూతమూ రాకూడదు, వాటిపై విజయాన్ని పొందాలి.

తండ్రి అంటారు, ఎప్పటివరకైతే నేను ఉంటానో అప్పటివరకు మీరు పురుషార్థం చేస్తూ ఉండండి. తండ్రి ఎన్ని

సంవత్సరాలు ఉంటారు? తండ్రి ఇన్ని సంవత్సరాలుగా కూర్చుని అర్థం చేయిస్తారు, బాగానే సమయాన్ని ఇస్తారు. సృష్టి చక్రాన్ని తెలుసుకోవడమైతే చాలా సహజము. 7 రోజుల్లో మొత్తం జ్ఞానమంతా బుద్ధిలోకి వచ్చేస్తుంది. ఇకపోతే, జన్మ-జన్మాంతరాల పాపాలు తొలగడంలో సమయం పడుతుంది. ఇదే కష్టమైనది. దీని కోసం బాబా సమయాన్ని ఇస్తారు. మాయ యొక్క విరోధం చాలా ఉంటుంది, పూర్తిగా మరపింపజేస్తుంది. ఇక్కడ కూర్చుంటారు, అలాగని మొత్తం సమయం స్మృతిలోనే ఏమైనా కూర్చుంటారా, అనేక వైపులకు బుద్ధి వెళ్ళిపోతుంది, దీనికోసం సమయాన్ని ఇవ్వాలి, శ్రమించి కర్మాతీత అవస్థను పొందాలి. చదువైతే చాలా సహజము. తెలివైన బిడ్డ అయితే 7 రోజులలో ఈ 84 జన్మల చక్రము ఎలా తిరుగుతుందో మొత్తం జ్ఞానమంతటినీ అర్థం చేసుకుంటాడు. ఇకపోతే, పవిత్రంగా అవ్వడంలో శ్రమ ఉంది. ఈ విషయంపై ఎన్ని హంగామాలు జరుగుతాయి. విషయమైతే సరైనదే, ఈ బ్రహ్మాకుమారీలు సోదర-సోదరీలుగా చేస్తారు అని మేము నిందించేవారము, కానీ విషయమైతే ఖచ్చితంగా సరైనదే అని భావిస్తారు. ఎప్పటివరకైతే మనం ప్రజాపిత బ్రహ్మా సంతానంగా అవ్వమో అప్పటివరకు పవిత్రంగా ఎలా ఉండగలము, అశుద్ధ దృష్టి నుండి శుద్ధ దృష్టి కలవారిగా ఎలా అవ్వగలము. ఈ యుక్తి చాలా బాగుంది - మనం బ్రహ్మాకుమారులము-కుమారీలము కనుక సోదర-సోదరీలము అయిపోయాము. దీని ద్వారా దృష్టిని శుద్ధంగా చేసుకోవడంలో ఎంతో సహాయం లభిస్తుంది. బ్రహ్మా కర్తవ్యం కూడా ఉంది కదా. బ్రహ్మా ద్వారా దేవీ-దేవతా ధర్మ స్థాపన లేక మనుష్యులను దేవతలుగా తయారుచేయడము జరుగుతుంది.

తండ్రి పురుషోత్తమ సంగమయుగంలోనే వస్తారు. మరి అర్థం చేయించేందుకు ఎంతగా శ్రమించవలసి వస్తుంది. తండ్రి పరిచయాన్ని ఇచ్చేందుకే సెంటర్లు తెరవడం జరుగుతుంది. అనంతమైన తండ్రి నుండి అనంతమైన వారసత్వాన్ని తీసుకోవాలి. భగవంతుడైతే నిరాకారుడు. శ్రీకృష్ణుడైతే దేహధారి, వారిని భగవంతుడు అని అనలేరు. భగవంతుడు వచ్చి భక్తి యొక్క ఫలాన్ని ఇస్తారు అని అంటారు కూడా, కానీ భగవంతుని పరిచయం లేదు. ఎంతగా మీరు అర్థం చేయిస్తారు, అయినా అర్థం చేసుకోరు. దేహధారులైతే తప్పకుండా పునర్జన్మలలోకి వస్తారు. ఇప్పుడు వారి ద్వారా వారసత్వం లభించజాలదు. ఆత్మలకు ఒక్క పరమపిత పరమాత్మ నుండి వారసత్వం లభిస్తుంది. మనుష్యులు, మనుష్యులకు జీవన్ముక్తిని ఇవ్వలేరు. ఈ వారసత్వాన్ని పొందేందుకు పిల్లలైన మీరు పురుషార్థం చేస్తున్నారు. ఆ తండ్రిని పొందేందుకు మీరు ఎంతగా భ్రమించేవారు. మొదట అయితే కేవలం ఒక్క శివుని పూజనే చేసేవారు, ఇంకెటువైపుకు వెళ్ళేవారు కాదు. అది అవ్యభిచారీ భక్తి, ఇతరుల మందిరాలు మొదలైనవి ఇన్ని ఉండేవి కావు. ఇప్పుడైతే లెక్కలేనన్ని చిత్రాలున్నాయి, మందిరాలు మొదలైనవాటిని తయారుచేస్తూ ఉంటారు. భక్తి మార్గంలో మీరు ఎంతగా శ్రమించవలసి ఉంటుంది. శాస్త్రాలలో గతి-సద్గతుల మార్గం ఏమీ లేదని మీకు తెలుసు, దానినైతే ఒక్క తండ్రే తెలియజేస్తారు. భక్తి మార్గంలో ఎన్ని మందిరాలను నిర్మిస్తూ ఉంటారు. వాస్తవానికి మందిరాలు కేవలం దేవీ-దేవతలవే ఉంటాయి, మనుష్యులు ఇంకెవ్వరివీ మందిరాలు తయారవ్వవు ఎందుకంటే మనుష్యులైతే పతితులు. పతిత మనుష్యులు పావన దేవతలను పూజిస్తారు. వారు కూడా మనుష్యులే కావచ్చు, కానీ వారిలో దైవీ గుణాలున్నాయి, ఎవరిలోనైతే దైవీ గుణాలు లేవో వారు వీరి పూజను చేస్తారు. స్వయము మీరే పూజ్యులుగా ఉండేవారు, మళ్ళీ పూజారులుగా అయ్యారు. మనుష్యుల భక్తిని చేయడము, ఈ 5 తత్వాల భక్తిని చేయడము వంటిది. శరీరమైతే 5 తత్వాలతో తయారుచేయబడింది. ఇప్పుడు పిల్లలు ముక్తిధామములోకి వెళ్ళాలి, దీని కోసం ఇంతటి భక్తిని చేసారు. ఇప్పుడు నాతోపాటు తీసుకొని వెళ్తాను. మీరు సత్యయుగంలోకి వెళ్ళిపోతారు. పతిత ప్రపంచం నుండి పావన ప్రపంచంలోకి తీసుకువెళ్ళేందుకే తండ్రి వచ్చారు. పావన ప్రపంచాలు ఉన్నవి రెండే - ముక్తి మరియు జీవన్ముక్తి. తండ్రి అంటారు - మధురాతి-మధురమైన పిల్లలూ, నేను కల్ప-కల్పము సంగమయుగంలో వస్తాను. మీరు భక్తి మార్గంలో ఎన్ని దుఃఖాలను పొందుతారు. నలువైపులా తిరిగి వచ్చాము, అయినా కానీ ప్రతి క్షణము దూరంగానే ఉన్నాము అన్న పాట కూడా ఉంది కదా. ఎవరి నుండి దూరంగా ఉన్నారు? తండ్రి నుండి. తండ్రిని వెతికేందుకు జన్మ జన్మలు తిరుగుతూ వచ్చారు, కానీ తండ్రి నుండి దూరంగానే ఉన్నారు, అందుకే ఓ పతిత-పావనా రండి, వచ్చి పావనంగా తయారుచేయండి అని పిలుస్తారు. తండ్రి తప్ప ఇంకెవ్వరూ తయారుచేయలేరు. కావున ఈ ఆటయే 5,000 సంవత్సరాల ఆట. ప్రతి ఒక్కరు కల్ప క్రితము ఏ రకంగానైతే చేసారో, డ్రామానుసారంగా అదే విధంగా పురుషార్థం చేస్తారు, దాని అనుసారంగానే రాజధాని స్థాపన జరుగుతోంది. అందరూ ఒకే విధంగానైతే చదువుకోరు. ఇది పాఠశాల కదా. ఇది రాజయోగం యొక్క చదువు, దేవీ-దేవతా ధర్మానికి చెందినవారు ఎవరైతే ఉంటారో వారు బయటకు వస్తారు. మూలవతనంలో కూడా ఏ సంఖ్య అయితే ఉందో, అది యథార్థంగా ఉంటుంది. ఎక్కువ, తక్కువ ఉండదు. నాటకంలో పాత్రధారుల సంఖ్య పూర్తిగా సరైనదిగా ఉంటుంది. కానీ దీనిని అర్థం చేసుకోలేరు. ఎంతమంది అయితే ఉన్నారో, అంతమంది ఎక్యురేట్ గా ఉన్నారు, మళ్ళీ వారు వచ్చి పాత్రను అభినయిస్తారు. మళ్ళీ మీరు కొత్త ప్రపంచంలోకి వస్తారు,

మిగిలినవారంతా అక్కడికి వెళ్ళిపోతారు. ఇప్పుడు ఎవరైనా లెక్క పెట్టాలనుకుంటే పెట్టవచ్చు. ఇప్పుడు తండ్రి మీకు చాలా గుహ్యాతి-గుహ్యమైన పాయింట్లను తెలియజేస్తారు. మొదట్లో అర్థం చేయించినదానికి మరియు ఇప్పుడు అర్థం చేయించినదానికి ఎంత తేడా ఉంది. చదువులో సమయం పడుతుంది. వెంటనే ఎవ్వరూ ఐ.సి.యస్.గా అయిపోరు. చదువు నంబరువారుగా ఉంటుంది. మనుష్యుల బుద్ధిలో సహజంగా కూర్చోగలిగేలా తండ్రి ఎంత సహజము చేసి అర్థం చేయిస్తారు. రోజు రోజుకు కొత్త-కొత్త పాయింట్లను అర్థం చేయిస్తూ ఉంటారు. ఇప్పుడు తండ్రి అంటారు, పతిత-పావనుడైన తండ్రినైన నన్ను పిలిచారు, నేను వచ్చాను కావున మీరు పావనంగా అవ్వండి కదా. స్వయాన్ని ఆత్మగా భావిస్తూ నన్నొక్కరినే స్మృతి చేసినట్లయితే మీరు సతోప్రధానంగా అయిపోతారు. మళ్ళీ పాత్రను అభినయించేందుకు ఇక్కడకు రావలసి ఉంటుంది. తండ్రి అంటారు, ఆత్మ పతితముగా అయ్యింది, అందుకే పావనంగా అయ్యేందుకు పతిత-పావనుడైన తండ్రిని గుర్తు చేస్తారు. ఇది ఎంత అద్భుతము, ఇంత చిన్న ఆత్మ ఎంతటి పాత్రను అభినయిస్తుంది, దీనిని సృష్టి అద్భుతము అని అంటారు. దానిని చూడడం జరగదు. మేము పరమాత్మ సాక్షాత్కారాన్ని పొందాలి అని కొందరు అంటారు. తండ్రి అంటారు, ఇంత చిన్నని బిందువును మీరేమి సాక్షాత్కారం చేసుకుంటారు. నేను తెలుసుకోవలసినవాడినే, ఇకపోతే చూడడమైతే కష్టము. ఆత్మకు పాత్రను అభినయించేందుకు ఈ కర్మేంద్రియాలన్నీ లభించాయి. ఎంతటి పాత్రను అభినయిస్తుంది, ఇది అద్భుతము. ఆత్మ ఎప్పుడూ తరుగదు. ఇది అవినాశీ డ్రామా. ఇది తయారై తయారుచేయబడిన అవినాశీ డ్రామా. ఇది ఎప్పుడు తయారుచేయబడింది అన్నది అడగలేరు. దీనిని అనాది అని అంటారు. మనుష్యులను అడగండి, రావణుడిని ఎప్పటి నుండి కాలుస్తూ వచ్చారు? శాస్త్రాలను ఎప్పటి నుండి చదువుతూ వచ్చారు? అనాదిగా చేస్తున్నాము అని అనేస్తారు, వారికి తెలియదు. తికమకపడ్డారు కదా. పిల్లలను ఏ విధంగానైతే చదివిస్తారో, అదే విధంగా తండ్రి కూర్చొని అర్థం చేయిస్తారు.

మనం పూర్తిగా బుద్ధిహీనులుగా ఉండేవారము, తర్వాత అనంతమైన వివేకం వచ్చింది అని మీకు తెలుసు. అది హద్దు చదువు, ఇది అనంతమైనది. అర్ధకల్పం పగలు, అర్ధకల్పం రాత్రి ఉంటాయి. 21 జన్మలు మీరు అంశమాత్రము కూడా దుఃఖాన్ని పొందలేరు. కొద్దిగా కూడా కష్టాన్ని కలిగించలేరు, ఎవ్వరూ దుఃఖాన్ని ఇవ్వలేరు అని అంటారు కదా. దాని పేరే ఉంది సుఖధామము. ఇక్కడైతే సుఖము లేనే లేదు. ముఖ్యమైన విషయము పవిత్రతకు సంబంధించినది. గుణాలు బాగుండాలి కదా.

పిల్లలకు ప్రతి విషయము స్పష్టంగా అర్థం చేయించడం జరుగుతుంది. లాభము మరియు నష్టము ఉంటుంది కదా. ఇప్పుడైతే తండ్రి అంటారు, లాభం విషయమే పోయింది. ఇప్పుడైతే నష్టమే నష్టము జరగనున్నది. వినాశన సమయం వస్తోంది, ఆ సమయంలో ఏమేమి జరుగుతుందో చూడండి. వర్షం కురవకపోతే ధాన్యం ఎంత ఖరీదు అయిపోతుంది. 3 సంవత్సరాల తర్వాత ఎంతో ధాన్యము ఉంటుంది అని ఎంతగానో అంటారు, మళ్ళీ ధాన్యాన్ని బయటి నుండి తెప్పిస్తూ ఉంటారు. ఒక్క గింజ కూడా లభించలేనటువంటి సమయం వస్తుంది. అంతటి ఆపదలు రానున్నాయి, వీటిని ఈశ్వరీయ ఆపదలు అని అంటారు. వర్షం కురవదు, అప్పుడు కరువు తప్పకుండా వస్తుంది. తత్వాలు మొదలైనవన్నీ పాడవ్వనున్నాయి. చాలా చోట్ల వర్షం నష్టపరుస్తుంది.

తండ్రి ఆది సనాతన దేవీ-దేవతా ధర్మాన్ని స్థాపన చేస్తున్నారని పిల్లలైన మీకు తెలుసు. ఇది మీ లక్ష్యము-ఉద్దేశ్యము, మిమ్మల్ని మళ్ళీ నరుని నుండి నారాయణునిగా తయారుచేస్తారు. ఈ అనంతమైన పాఠాన్ని అనంతమైన తండ్రే చదివిస్తారు. ఎవరు ఎలా చదువుకుంటారో, అటువంటి పదవిని పొందుతారు. తండ్రి అయితే పురుషార్థం చేయిస్తారు. పురుషార్థం తక్కువగా చేసినట్లయితే పదవి కూడా తక్కువది పొందుతారు. టీచరు కూడా విద్యార్థులకు అర్థం చేయిస్తారు కదా. ఇతరులను ఎప్పుడైతే తమ సమానంగా తయారుచేస్తారో, అప్పుడే, వీరు బాగా చదువుతున్నారు మరియు చదివిస్తున్నారు అని తెలుస్తుంది. ముఖ్యమైనది స్మృతి యాత్రయే, శిరస్సుపై పాపాల భారము ఎంతగానో ఉంది, నన్ను స్మృతి చేసినట్లయితే పాపాలు భస్మమవుతాయి. ఇది ఆత్మిక యాత్ర. శివబాబాను స్మృతి చేయండి అని చిన్న పిల్లలకు కూడా నేర్పించండి. వారికి కూడా హక్కు ఉంది. స్వయాన్ని ఆత్మగా భావిస్తూ తండ్రిని స్మృతి చేయాలి అన్నది వారు అర్థం చేసుకోరు. అలా చేయరు, కేవలం శివబాబాను స్మృతి చేస్తారు. శ్రమ చేస్తే వారి కళ్యాణం కూడా జరగగలదు. అచ్ఛా!

మధురాతి-మధురమైన సికీలధే పిల్లలకు మాత-పిత బాప్ దాదాల ప్రియస్మృతులు మరియు గుడ్ మార్నింగ్. ఆత్మిక పిల్లలకు ఆత్మిక తండ్రి నమస్తే.

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. నరుని నుండి నారాయణ పదవిని ప్రాప్తించుకునేందుకు అనంతమైన తండ్రి నుండి అనంతమైన పాఠాన్ని నేర్చుకొని ఇతరులను చదివించాలి. తమ సమానంగా తయారుచేసే సేవను చేయాలి.

2. లోభం, మోహం యొక్క బంధాలేవైతే ఉన్నాయో వాటిని తొలగించుకునే శ్రమ చేయాలి. ఏ భూతమూ లోపలకు ప్రవేశించని విధంగా మీ చరిత్రను తీర్చిదిద్దుకోవాలి.

వరదానము:- భగవంతుడు మరియు భాగ్యం యొక్క స్మృతి ద్వారా ఇతరుల భాగ్యాన్ని కూడా తయారుచేసే హర్షితమయ భాగ్యశాలి భవ

అమృతవేళ నుండి మొదలుకొని రాత్రి వరకు మీ రకరకాల భాగ్యాలను స్మృతిలోకి తెచ్చుకోండి మరియు వాహ్ నా శ్రేష్ఠ భాగ్యము అని ఇదే పాటను పాడుతూ ఉండండి. ఎవరైతే భగవంతుడు మరియు భాగ్యం యొక్క స్మృతిలో ఉంటారో వారే ఇతరులను భాగ్యశాలులుగా తయారుచేయగలరు. బ్రాహ్మణులు అంటేనే సదా భాగ్యశాలులు, సదా అదృష్టవంతులు. బ్రాహ్మణ ఆత్మ యొక్క సంతోషాన్ని తగ్గించగలిగే ధైర్యం ఎవ్వరికీ లేదు. ప్రతి ఒక్కరూ హర్షితులు, అదృష్టవంతులు. బ్రాహ్మణ జీవితంలో సంతోషం పోవడము అసంభవము, శరీరం పోయినా కానీ సంతోషం పోకూడదు.

స్లోగన్:- మాయా ఊయలను వదిలి అతీంద్రియ సుఖమనే ఊయలలో సదా ఊగుతూ ఉండండి.